**:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (21.02.2021)**

**01.** పల్లవి : పెరిగినాడు చూడరో పెద్ద హనుమంతుడు ।
పరగి నానా విద్యల బలవంతుడు ॥ ॥ పెరిగినాడు ॥

**02.** చరణం : రక్కసుల పాలికి రణరంగ శూరుడు ।
వెక్కసపు ఏకాంగ వీరుడు ।
దిక్కులకు సంజీవి తెచ్చిన ధీరుడు ।
అక్కజమైనట్టి ఆకారుడు ॥ ॥ పెరిగినాడు ॥

**03.** చరణం : లలిమీరిన యట్టి లావుల భీముడు ।
బలు కపికుల సార్వభౌముడు ।
నెలకొన్న లంకా నిర్ధూమధాముడు ।
తలపున శ్రీరాము నాత్మారాముడు ॥ ॥ పెరిగినాడు ॥

**04.** చరణం : దేవకార్యముల దిక్కువరేణ్యుడు ।
భావింపగల తపః ఫల పుణ్యుడు ।
శ్రీ వేంకటేశ్వర సేవాగ్రగణ్యుడు ।
సావధానుడు సర్వశరణ్యుడు ॥ ॥ పెరిగినాడు ॥

\- - -

:: **“సుందరకాండ పఠనం” - కార్యక్రమ ముగింపులో ... ::  (21.02.2021)**

**01.** పల్లవి :	ఏఁడివో అల విజయ రాఘవుఁడు ।
పోఁడిమిఁ గొలువునఁ బొదలీఁ జెలియా ॥	॥ ఏడివో ॥

**02.** చరణం :	రాముఁడు లోకాభి రాముఁడు గుణ- ।
ధాముఁ డసురులకు దమనుఁడు ।
తామర కన్నుల దశరథ తనయుడు ।
మోమున నవ్వీ మొక్కవే చెలియా ॥	॥ ఏడివో ॥

**03.** చరణం :	కోదండ ధరుఁడు గురుకిరీట పతి ।
పోదిన సురముని పూజితుఁడు ।
ఆదిమ పురుషుఁడు అంబుద వర్ణుఁడు ।
నీదెస చూపులు నించీఁ జెలియా ॥	॥ ఏడివో ॥

**04.** చరణం :	రావణాంతకుఁడు రాజశేఖరుఁడు ।
శ్రీ వేంకటగిరి సీతాపతి ।
వావిలిపాటిలో వరమూర్తి దానై ।
వోవరిఁ గొలువున నున్నాఁడే చెలియా ॥	॥ ఏడివో ॥

- - -